విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

23న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా మహాసభలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గ్రామ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా మహాసభలు ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటలకు ఎల్లయ్యపాలెంలోని కడివేటి వెంకయ్య ప్రాంగణంలో నిర్వహిస్తామని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నంది పోగుల రమణయ్య తెలిపారు. శనివారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ శ్రమజీవుల కోసం భూస్వాముల పెత్తందారుల దోపిడీల ను ఎదిరించి నెల్లూరు జిల్లాలోనే ఏర్పడిన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం దేశ వ్యాప్తంగా విస్తరించిందని ఇంతటి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా మహాసభలు ఈనెల 23వ తేదీ ఎల్లాయపాలెంలో నిర్వహిస్తామని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కే రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ లతోపాటు సీపీఐ , సిపిఎం, టిడిపికి చెందిన పలువురు నాయకులు వివిధ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొంటారని, ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్ షాన్వాజ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ ఫరీదా ఎస్.కె ఎస్దాని రూరల్ మండలం సీపీఐ సహాయ కార్యదర్శి ఆదినారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మహిళ సాధికార తోనే అభివృద్ధి సాధ్యమని భావించిన ప్రభుత్వం వారి సంక్షేమ దిశగా పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మహిళా సాధికారత లో భాగంగా శనివారం స్థానిక మత్స్య కళాశాలలో మూడవ విడత ఆసరా పథకాన్ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు లక్షల్లో ఇవ్వడం కంటే సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలైన 1,80,000 పరిశ్రమలను ఏర్పాటు చేయడం వల్ల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిన అవకాశం ఉంటుందని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి ఆ వైపుగా పనిచేస్తున్నారని తెలిపారు. మహిళలు తమ ఇంటి వద్దనే పిండి మిల్లు, ఫ్లోర్ మిల్లు, కారంపొడి మిల్లు, పాప్కాన్ తయారీ వంటి చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడం వల్ల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందారని, అందువల్ల ఆ కుటుంబం అభివృద్ధి తే రాష్ట్రం కూడా అభివృద్ధి చెందినట్టేనని అందువల్ల ఇలాంటి పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారని ఆయన తెలిపారు. సహకార బ్యాంకుల్లో ఏ బ్యాంకు ఇవ్వని విధంగా 75 పైసలు వడ్డీకి రుణా లను అందజేస్తున్నాయని, ప్రతిచోట సహకార బ్యాంకులను ఏర్పా టు చేస్తే బాగుంటుందని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ఆసరా పథకాన్ని ఏర్పాటు చేసి నాలుగు విడతల్లో మహిళలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను తీరుస్తున్నారని, ప్రస్తుతం ఇప్పటికే మూడో విడత ఇవ్వగా చివర విడత జనవరి నెలలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు పొదుపు మహిళలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే మర్చిపోయా యని ఆయన గుర్తు చేశారు. మూడో విడతగా ముత్తుకూరు మండలానికి ఐదు కోట్ల 78 లక్షల పదకొండు వేల 24 రూపాయలను ఆసరా పథకం కింద మూడో విడత మంజూరు చేశామని ఆయన తెలిపారు. తొలుత పిడి సాంబ

శివారెడ్డి రాష్ట్ర ప్రభు త్వం మహిళల అభి వృద్ధి కోసం చేస్తున్న పథకా లను వివరాలను తెలిపా రు. సూక్ష్మ పరిశ్రమ ల యంత్రాలను లబ్ధిదా రులకు మంత్రి పంపిణీ చేశారు. కొందరు మత్స్యకా రులకు ఇంటిని వేసిన స్థలాల పట్టాలను కూడా పంపిణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, మండలం పరిషత్ వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, నాయకులు కాకుటూరు లక్ష్మణరెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, మారు సుధాకర్ రెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వ ర్లు, నవీద్ భాషా, సర్పంచులు బూదూరు లక్ష్మి, అన్నా బత్తిన కృష్ణవేణి, మునుకూరు జనార్దన్ రెడ్డి, ఆలపాక సీనయ్య, కాకి మస్తానమ్మ పాల్గొన్నారు.

నెల్లూరులో దంపతుల ఆత్మహత్య - కారణాలపై పోలీసుల ఆరా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరులో దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. నగరంలోని వెంగళరావునగర్ లో నివాసం ఉంటున్న దేవళ్ల కృష్ణయ్య(55), దేవళ్ల సుజాత (50) ఇద్దరు దంపతులు శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. జలదంకి మండలం, చామదల గ్రామానికి చెందిన వీరు మూడు నెలల క్రితం నెల్లూరుకు వచ్చారు. వెంగళరావునగర్ లో అద్దె గృహంలో నివాసం ఉంటున్నారు. వారితో పాటూ ఉండే చిన్న కుమార్తె ఉదయం బయటకు వెళ్లిన తర్వాత వీరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టు మార్టం కు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకు నేందుకు దర్యాప్తు చేస్తున్నారు.

బిజెపి నాయకుల పై దాడికి ఖండన

విశాలాంధ్ర- ఉదయగిరి: భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సత్య కుమార్ పై వైసీపీ మూకలు దాడిని ఖండిస్తున్నామని బిజెపి నాయకులు అన్నారు . శనివారం స్థానిక బిజేపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి ముఖ్య నాయకులు మాట్లాడుతూ అమరావతి రాజధానికి మద్దతుగా జరిగిన రైతు సదస్సులో పాల్గొన్న సత్యకుమార్ అమరావతే ఏకైక రాజధాని అని చెప్పటంతో ఆ మాట జీర్ణించుకోలేక పోలీసుల ద్వారా క్యాన్వాయి ఆపించి రాళ్ళ దాడికి పాల్పాడటం వై ఎస్ ఆర్ సి పి పతనానికి నాంది అన్నారు. బీజేపీ జోలికి రావటం తమ పతనాన్ని కోరి తెచ్చుకోవటమే నని హెచ్చరించారు. నందిగామ సురేష్ ఒక బాధ్యత కలిగిన ఎంపి స్థాయిలో ఉండి ఇలాంటి దుర్మార్గపు చర్యలకు తన మనుషులను ప్రోత్సహించటం ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్నట్టా.. అని ప్రశ్నించారు. బిజెపి నాయకుల, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నాసినం చేసి, మూడు రాజధానులు నాటకం ఆడి ప్రశ్నిస్తే దాడులు చేస్తారా ఖబర్దార్ అంటూ తీవ్ర పదజాలం తో హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల. రోశయ్య యాదవ్, రాష్ట్ర మైనారిటీ మోర్చా కోశాధికారి షాజహాన్, గన్నేపల్లి పంచాయతీ సర్పంచ్ నెల్లూరు. వెంకట స్వామి నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు ఎర్రగుంట్ల. సునోమియా పాల్గొన్నారు.

వైభవంగా సరస్వతీ పూజ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని జెమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం అ త్యం త వైభవంగా సరస్వ తి పూజ నిర్వహించామని పాఠ శాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జరగనున్న పదవ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులు ఎలాంటి భయాం దోళ నలకు గురి కాకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, సరస్వతి దేవి కటా క్షాలతో అమ్మవారి అనుగ్రహం పరిపూర్ణంగా కలగాలని, సరస్వతి పూజ రాపూరు శివాలయం ప్రధాన అర్చకులు కారంచెడు వేంకటేశ్వ ర్లు వేద మంత్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించా మని ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో ఉన్నత స్థితికి వెళ్లాలని సరస్వతీ దేవి కృపా కటాక్షలు విద్యార్థులకు కలగాలని పూజ లు నిర్వ హించారని కరస్పాండెంట్ మునీంద్ర రెడ్డి తెలిపారు. పూజ అనం తరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్షలో రాసేందుకు కావాల్సిన సామాగ్రిని పంపిణీ చేశారని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో జేమ్స్ స్కూల్లోని అధ్యాపకులు, విద్యార్థులు, వాహన సిబ్బంది పా ల్గొన్నారు.

పేదలకు అత్యాధునిక వైద్య సేవలే లక్ష్యం - ఎం.పీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని పేద ప్రజలందరికీ అత్యా ధు నిక వైద్య సేవలు అం దిం చడమే లక్ష్యంగా "పట్టణ ఆరోగ్య కేంద్రాలు" విధులు నిర్వహిస్తాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. స్థానిక 34వ డివిజను పొదలకూరు రోడ్డులో నూతనంగా నగరపాలక సంస్థ నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివా రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని కొన్ని వ్యాధులను సైతం పథకంలో చేర్చి పేదలందరికీ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. సాధారణ చెక్అప్ లతో పాటు అవస రమైన అన్ని మందులను ఉచితంగా అందజేసి ప్రజలపై ఆర్థిక భారం లేకుండా అన్ని చర్యలు తీసుకుం టున్నామని వెల్లడించారు. వయో వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్న చిన్నారులు స్థానిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అనుభవజ్ఞులైన వైద్యుల వైద్య సహాయం పొందాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక 19వ డివిజన్ మినీ బైపాస్, గోమతి నగర్, దంరో షో రూమ్ సమీపంలో డ్రైను కాలువల నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ప్రగతి నగర్ కూడలిలోని 34/1 వార్డు సచి వాలయాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. సచి వాలయం ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలును కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మాలలో నాయకులు ఆనం విజయ్ కుమార్ రెడ్డి, కొండ్రెడ్డి రంగారెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్, స్థానిక కార్పొరేటర్ షేక్ ఫమేదా, నగర పాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి హరిత ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలి
- రెండవ పంటకు నీరు అందిస్తాం
- 3 వేలు జగనన్న ఇళ్లకు ఒకే సారి గృహప్రవేశం
- చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్
- కలెక్టర్ చక్రధర్‌బాబు

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాధా న్యతా పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో డివిజన్ స్థాయి లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కె.వి.ఎస్.చక్రధర్ బాబు పేర్కొన్నారు. కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరాన్ని శనివారం ఆయన కావలి ఆర్డీవో వి.కె.శీనా నాయక్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యతా పథకా లను ప్రజలకు చేరువ చేయ డంలో డివిజన్ స్థాయిలోని అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసు కురావాలన్నారు. ఈ సంవత్సరం వేసవి కాలంలో ఎక్కువ ఉష్ణోగతలు పెరిగే అవకాశం వుందని వాతా వరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రజలు ఎక్కడా తాగు నీటికి ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో సంబంధిత శాఖల అధికారులు ముందుకు వెళ్లా లన్నారు. ఈ వేసవిలో డివిజన్ పరిధిలో త్రాగునీటి సమస్యను అధిగమించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకా రంతో ప్రధాన రహదారి కూడళ్ళ వద్ద, స్కూల్స్, హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాల వద్ద తాగు నీటి వసతి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెండో పంటకు కూడా సాగు నీటిని ఇస్తామని కలెక్టర్ తెలిపారు. కావలి పట్టణ పరిధిలో అందరికీ ఇళ్ల కార్యక్రమం కింద మెగా లే-అవుట్ లో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపడు తామన్నారు. ఈ మెగా లే అవుట్ లో 3 వేల గృహాలు ఒకే సారి గృహప్రవేశాలు జరిగేలా ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు అన్నీ చర్య లు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూమికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చుక్కల భూముల సమస్యలను పరిష్క రించనున్నట్లు తెలిపా రు. చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో ఒక ప్రత్యేక సెల్ ను కూడా ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట రమణ, ఇంఛార్జి మున్సిపల్ కమీషనర్ శ్రీనివా సుల రెడ్డి, తహశీల్దారు మాధవరెడ్డి, ఎంపిడిఓ అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు , ఆర్డీవో, తహశీల్దార్ కార్యా లయపు సిబ్బంది, పాల్గొన్నారు.

మాలకొండ దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మం డలంలోని ప్రసిద్ధి పొందిన మాల కొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసిం హ స్వామిని శనివారం తూ ర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మె ల్సీ డాక్టర్ లికంచర్ల శ్రీకాంత్ దర్శిం చుకున్నారు. ప్రధాన పూజారి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరి కృష్ణ స్వామి, వారిని దర్శించుకున్నారు. వారి వెంట కందు కూరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్ , తెలుగు యువత నాయకులు మేకల అశోక్, శ్రీహరి, యువ రత్న రాజేష్, శ్రీనువాసులు పాల్గొన్నారు.

ఆక్రమిత వక్ఫ్ బోర్డు భూములు స్వాధీనం చేసుకుంటాం..

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ పరిధిలోని వక్ఫ్ బోర్డ్ సంబంధించిన స్థలాలు, మసీదు మాన్యాలు, పీర్ల చావిడి మాన్యాలు ఏవైతే అక్రమణకు గురైన వాటిని జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రసిడెంట్ షేక్ మీరా మొహిద్దిన్ ఆదేశాల మేరకు గుర్తించడం జరిగిందని నెల్లూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ మెంబర్ షేక్ షఫీ ఉల్లా శనివారం తెలిపారు. ఆక్రమణలో వున్న భూములు టీడీపీ నాయకులు ఆక్రమించుకొని అక్రమ రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయించారని అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వాటిని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ స్పెషల్ ఆఫీసర్ షేక్ షీరిన్ బేగం దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. కావలి పట్టణ నడిబొడ్డున దాదాపు 4 కోట్ల విలువైన స్థలాన్ని టీడీపీ నాయ కులు, వారి కుటుంబ సభ్యుల పేరున ఫేక్ డాక్యుమెంట్ లు సృష్టించి విక్రయించారని, త్వరలో వక్ఫ్‌బోర్డ్ నెల్లూరు జిల్లా ఇన్‌స్పెక్టర్ ద్వారా విచారణ జరిపించి ఆక్రమణకు పాల్పడిన వారిపై భూ ఆక్రమణ కేసులు నమోదు చేయిస్తామని వారు తెలిపారు. కావలి నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 ఎకరాల భూమి వుందని, ముస్లింలకు సంబంధించిన స్థలాలలో ఒక్క గజం అన్యాక్రాంతమైన సహించేది లేదని వారు హెచ్చరించారు. భూములు ఆక్రమణకు గురైన వాటి కోసం మైనారిటీ సోదరులు కలిసి కట్టుగా పోరాడాలన్నారు. వక్ఫ్ స్థలాలు ఏవైతే ఉన్నాయో వాటిలో వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ ద్వారా వారం రోజుల్లోపు బోర్డ్ లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ మెంబర్ దస్తగిరి భాషా, వాయిస్ ఆఫ్ ముస్లిం నాయకులు మొగల్ సలీమ్ బేగ్, జామియా మసీద్ ప్రెసిడెంట్ ఎస్ డి రషీద్, అహలేసున్నతుల్ ఉత్తరం పేట మసీద్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్, ఫుటేషావలి దర్గా ఇంచార్జ్ షేక్ నసీర్ అహ్మద్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నజీర్ భాష, సెక్రటరీ షేక్ సిరాజ్ ముస్లిం పెద్దలు సయ్యద్ పైసుద్దిన్, దస్తగిరి భాషా, నజీర్ భాష (పండు), షకీల్, సుల్తాన్, మస్తాన్ బాషా పాల్గొన్నారు.

105 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

విశాలాంధ్ర -లింగసముద్రం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ మూడో తేదీ జరుగుతున్న10వ తరగతి పరీక్షకు హాజరవుతున్న 105 మంది విద్యా ర్థులకు వలేటివారిపాలెం మండలం కాకుటూరు గ్రామానికి చెందిన స్థిరాస్తి వ్యాపారి పొడ పాటి సుధాకర్ పరీక్ష సామాగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భం గా ప్రధానో పాధ్యాయులు కే సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో సహకారం అందించిన సుధాకర్ గొప్ప మనసును అభినందించారు. సుధాకర్ మాట్లాడుతూ తాను చేసిన గొప్ప పని ఏమీ లేదని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నదే ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోనలో బలిజ, కాపు సత్రంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండ లం లోని పెనుశిల లక్ష్మినరసింహ స్వామి క్షేత్రంలో ప్రతి నిత్యం బలిజ, కాపు అన్నదాన సత్రం లో భక్తులకు అన్నదానం నిర్వ హిస్తున్నామని ,బలిజ, కాపు అన్నదాన సత్రం వ్యవస్థాపకు లు కోనేటి వేంకటనర్సయ్య మనవడు సత్రం ప్రసిడెం ట్ కార్యనిర్వహకులు కోనేటి మొరళీకృష్ణ రాయల్ తెలిపారు. రాయల్ మాట్లాడుతూ పెనుశిల లక్ష్మి నరసింహస్వామికి శనివారం ఇష్టమైన రోజు కావ డం ఉదయం 5 గంటలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు అంగ రంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామిని భక్తు లు నేత్రానందంగా దర్శించుకున్నారు. శనివారం కావడం తో కోనలో భక్తులు సందోహంతో స్వామి వార్లను, దర్శించుకున్న భక్తులకు రుచికరమైన భోజనం అన్నదాన సత్రంలో కమిటీ సభ్యులతో ఏర్పాట్లు చేశామని మురళీ రాయల్ తెలిపారు. ఈ కార్యాక్రమాల లో, వైస్ ప్రెసిడెం ట్ ఆవుల బాల రోశయ్య, పాటి శెట్టిబ్రదర్స్, కమిటీ సభ్యులు గంగి శెట్టి వేంకటేశ్వర్లు, నగిరి వేణు గోపాల్, సత్రం మే నేజర్ సాయి నరసింహ పాల్గొన్నారు.

రేపటి నుండి టెన్త్ పరీక్షలు

విశాలాంధ్ర -మనుబోలు: రేపటి నుండి 10 పరీక్షలు ప్రారంభం కానున్నాయని అందుకు సంబంధించి మనుబోలు మండలంలో టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బాలుర హై స్కూల్ హెచ్ఎం. డేవిడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తమ పాఠశాలలో 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వాళ్ళందరికీ పరీక్ష సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక విద్యార్థి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి ఆహారం తీసుకుంటూ పరీక్షలు పూర్తయిదాకా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి బాగా పరీక్షలు రాసి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మూడవ తేదీ నుండి ప్రారంభం కానుండడంతో ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై 12.45 గంటలకు ముగు స్తుందని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి మైలురాయి వంటిదని కనుక శ్రద్ధగా ప్రతి ఒక్కరూ చదువుకొని ఉత్తీర్ణులు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంతారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు వితరణ

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఆర్టీసీ డిపో పరిధి లోని దాదాపు 100 బస్సు లలో ఫస్ట్ ఎయిడ్ బాక్సుల నిర్వహణ కోసం ప్రముఖ వైద్యులు డాక్టర్ రామస్వామి మెడికల్ కిట్లను అందజే శారు. ఈ మేరకు 30 వేల రూపాయలు విలువ చేసే బాండేజ్ సామాగ్రిని అయన కావలి డిపో అధికారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధికి డాక్టర్ రామస్వామి ఎల్లప్పుడూ సహకరిస్తున్నారని అన్నారు. కరోనా కష్టకాలంలో కార్మికులు, ప్రయాణికుల కొరకు అవగాహనా సామాగ్రిని అంద జేశారని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే ప్రాథ మిక చికిత్స అందజేస్తే, గాయపడిన వారి ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువని అన్నారు. సిబ్బందికి ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించడంతో పాటు ఫస్ట్ ఎయిడ్ బాక్సుల నిర్వహణకు దాతల సహకారం తీసుకుంటున్నామని, ఈ విషయం డాక్టర్ రామ స్వామికి తెలుపగానే మెడికల్ కిట్లను అందజేసారని వివరించారు. కార్మికులు, ప్రయాణికుల పక్షాన డాక్టర్ రామ స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవియార్ బాబు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన గుంటుపల్లి దంపతులు

విశాలాంధ్ర - కావలి : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్య క్షు లు, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ను తెలుగు మహిళ రాష్ట్ర ఉపా ధ్య క్షురాలు, జోన్ -3 ఆర్ టిఎస్ కో-ఆర్డి నేటర్ గుంటు పల్లి శ్రీదేవి చౌదరి, కావలి నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షు డు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి శనివారం తాడేప ల్లి లోని టిడిపి కార్యా ల యంలో కలిశారు. జోన్ - 3 పరిధిలోని 5 పార్లమెంట్ల పరిధిలోని 35 నియోజకవర్గాల్లో జరుగు తున్న ఆర్‌టిఎస్‌కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు.

బివి రమణకు జాతీయ సేవా పురస్కారం

విశాలాంధ్ర-కందుకూరు: బివి రమణ జాతీయ సేవా పురస్కారం అందుకున్నారు. నెల్లూరులో విశ్వంభ ర చారిట బుల్ ట్రస్టు అధ్యక్షులు సువర్ణ కుమారి చేతుల మీదగా బివి రమణకు జాతీయ సేవా పురస్కారం అందజేశారు. అమ్మ వెల్ఫేర్ సొసైటీ తరుపున పేద విద్యార్థినీ, విద్యార్థులకు చదువుకు సంబంధించిన సామాగ్రి ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారి అందజే స్తున్నారు. విద్యార్థులకు యోగా , ధ్యానం , నైతికక విలువ లు పెంపొందించే విధంగా శిక్షణాలు , కరోనా సమయంలో ఎంతో మందికి వివిధ రకాల సేవలందించారు. బివి రమణ అవార్డు అందుకోవటంతో స్నేహితులు , బంధువులు , పాఠశాల సిబ్బంది ఆయనకు అభినం దనలు తెలిపారు.

ప్రకాశంలో రామయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు:గతం కంటే భిన్నంగా రెండు శుభ పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న తన పుట్టినరోజు వేడుకలు కాలేజీకి, విద్యార్థులకు, అధ్యా పకులకు భవిష్యత్ శుభ సూచికం కావాలని కరస్పాండెంట్ కంచర్ల రామ య్య ఆకాంక్షించారు. అనూహ్యంగా తనకు జరిగిన బైపాస్ సర్జరీ విజయంతో పెరిగిన ఆయుష్, కాలేజీ డైరెక్టర్ చట్ట సభకు భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలుపు శుభ పరిణామాలుగా ఆయన అభివర్ణిం చారు. మరో నెల రోజుల్లో తాను మరింత ఆరోగ్యంతో పుంజుకొని విద్యార్థులకు అధ్యాపకులకు భవితకు తోడ్పడే ప్రణాళికలను అమలుకు పూనుకుం టానని ఆయన హామీ ఇచ్చారు. చట్టసభల్లో అడుగుపెట్టిన శ్రీకాంత్ తనవంతు కృషితో కాలేజీ ప్రగతికి తోడ్పడగలరని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ హృదయ బైపాస్ తర్వాత కరస్పాండెంట్ శక్తివంతునిగా అయిన తీరు కచ్చితంగా కాలేజీ అభివృద్ధి,విద్యార్థులు, సిబ్బంది సంక్షేమా నికి ఉపయోగపడుతుందని

విశ్వాసం వ్యక్తం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ ఈ రెండు పరిణామాల ప్రకాశం ప్రగతికి దోహదపడ తాయన దం మీ సందేహమని అధ్యాపకులు, విద్యా రు ల హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. గతంలో ఒక పత్రికలో ప్రచురి తమైన "ఈ పెద్దాయన కాలేజీ మొత్తానికి డాడీ" వ్యా సాన్ని అధ్యాప కులు విద్యార్థులు చిత్రపటం గా రూపొందించి కరస్పాండెంట్ రామ య్యకు పుట్టినరోజు కానుకగా అందజేశారు. హ్యూమానిటీస్ విభాగం హెచ్ఓడి జి. ప్రసాద్ సి.ఎస్.సి హెచ్ ఓ డి ఎం.ఎం.రాయుడు, అడ్మిషన్స్ ఇన్చార్జి డి.కొండల రావు విద్యార్థులు కిలారి లావణ్య చౌదరి, సి.హెచ్. యాని ఆశ్రిత, పి. బేబీ, ఎం. ఉమామహేశ్వరి, కె.అనూష, డి.వైష్ణవి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి అంబేద్కర్ విగ్రహం బహుకరణ

విశాలాంధ్ర-కందుకూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నిక ల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన కంచర్ల శ్రీకాంత్‌కి కందుకూ రు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కంచర్ల శ్రీకాంత్ ,ఇంటూరి నాగేశ్వరావుని శాలువాతో సత్కరించి నిలువెత్తు అంబేద్కర్ విగ్రహాన్ని టిడిపి కందుకూరు టౌన్ మహి ళా ఆర్గనైజింగ్ సెక్రటరీ మయూరి కంసాని బహుకరించారు.

విష్ణు దేవాలయంలో ప్రత్యేక పూజలు -భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-మనుబోలు: ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక విష్ణు దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాచార్యులు శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవ స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలం కరించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న దానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి దర్శించు కుని తమ మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకారించారు. ఈ కార్యక్రమంనకు ఏలూరు భాస్కర్ రెడ్డి, భారతమ్మ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు నిబంధనలు ప్రకారం నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: నెల్లూరు జిల్లా బ్రాంచ్ ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు ఏకపక్షం గా ,నిబంధ నలకు విరుద్ధం గా ఒంటెద్దు పోకడ లతో జరిపి నెల్లూరు రెడ్ క్రాస్‌ని సొంత జేబు సంస్థగా ,రెడ్ క్రాస్‌ను తమ జాగీరు చేసుకోవాలి అనుకొనే వారికీ హైకోర్ట్ 2023 మార్చి 31వ తేదీన రిట్ పిటీషన్ నెంబర్ 8130/2023 ఇచ్చిన తీర్పు ఒక చెంపపెట్టు అని, సేవ చేసే వాళ్ళకి కాకుండా నా అనుకునే వాళ్లని పాలక వర్గం లో దొడ్డి దారిన చోటు కల్పించి, కొందరు రెడ్ క్రాస్ ను తమ గుప్పిట్లో పెట్టుకోవాలి అనుకోవటం చాల దురదృష్టకరమని కేవలం 15 మందికి మాత్రమే జిల్లా మేనేజింగ్ కమిటీ కి ఎన్నికలు జరపాలని తీర్పులో స్పష్టం చేశారని, 23 మార్చి 18 న ఎన్నికల నోటిఫికేషన్ లో కేవలం ఒక గంట లో నామినేషన్స్ ,ఇంకో గంట లో నామినేషన్స్ పరిశీలన , ఇంకో గంట లో ఉపసంహరణ కి సమయం ఇవ్వటం పై కూడా కోర్టు దృష్టిలో వుందని రెడ్ క్రాస్ జీవిత సభ్యులు బి సురేంద్ర నాథ్ రెడ్డి , న్యాయవాది రెడ్ క్రాస్ జీవిత సభ్యులు చుక్కారమేష్ అన్నారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు అభినందనలు

విశాలాంధ్ర-కందుకూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కంచర్ల శ్రీకాంత్‌కు పలువురు టీడీపీ నాయకులు అభినం దించారు. శనివారం స్థానిక వెంగమాంబ కళ్యాణ మండలంలో కందుకూరు నియోజక వర్గ టీడీపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు అభినందన సభ నిర్వహించారు. తొలుత పట్టణంలోని దివి కొండయ్య చౌదరి విగ్రహానికి , బాబుజగ్జీవన్ రావు విగ్రహానికి , అంబేద్కర్ విగ్రహానికి , ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , నెల్లూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ , కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం , కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , ప్రకాశం జిల్లా డెయిరీ మాజీ ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించటానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పతనం ప్రారంభమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి అవలభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకస్తున్నారని చెప్పారు. పట్టభద్రులు స్పష్టంగా తీర్పు ఇచ్చారని చెప్పారు. తూర్పు రాయలసీమ , పశ్చిమ రాయల సీమలో టీడీపీ అభ్యర్థుల గెలుపే నిదర్శనమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల కూడా కందుకూ రు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా నిలవనున్న ఇంటూరి నాగేశ్వరావును గెలిపిం చాలని , చంద్రబాబు నాయుడును సిఎంను చేయాలని ఆయన టీడీపీ నాయకులకు ,కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.కందుకూరు టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం చెందిన కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు తమకు నూతన ఉత్సహం నింపిందన్నారు. కందుకూరు నియోజక`వర్గంలో కూడా టీడీపీ జెండా ఏగరవేశా మన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి కుంట్టుపడిందన్నారు. 2014 నుంచి కందుకూరుకు బైపాస్ వస్తుందని స్థానిక ఎమ్మెల్యే చెప్పతూనే ఉన్నారన్నారు. ఇప్పుడు అడుగుతున్నాను. బైపాస్ ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును గాలికొసిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తి చేయటానికి దాదాపు రూ 2వేల కోట్లు వరకు ఖర్చు చేయవల్సి ఉండగా వైసీపీ ప్రభుత్వం తన చివరి బడ్జెట్‌లో రూ.101కోట్లు మాత్రమే ప్రకటించటం పట్ల సాగు , తాగు నీటి ప్రాజెక్టుల పై వైసీపీకి చిత్తశుద్ధిలేదని తేలిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే వెలుగొండ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రెండు సొరంగాల గుండా నీటి విడుదల చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, వేముల గోపాలరావు, నియోజవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య, తెలుగు మహిళా సైన్యం , కల్లూరి శైలజ , ముప్పరాజు హారిక , సరిత , అత్తింటి శ్రీలక్ష్మి, పార్టీ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల కమిటీల నాయకులు, అన్ని గ్రామా ల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో కార్యక్రమానికి తరలివచ్చారు.

చలో ఢిల్లీ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - కావలి : కార్మికులు, కర్షకుల ఐక్యతతో ఈనెల 5వ తేదీ నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం స్థానిక సిఐటియు కార్యా లయంలో వాల్ పోస్టర్లను సిఐటియు నాయకులు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్ మాట్లాడుతూ సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, కర్షకుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతుందని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. పై సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జరిగే కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, రైతులు వ్యవసాయ కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పట్టణ సహాయ కార్యదర్శి పెంచల నరసింహం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన అనంతరం రైతులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, కార్మికులకు కనీస వేతనాలు లేవని, నిరుద్యోగుల సమస్య పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వంత పాడుతూ పరిపాలన సాగిస్తుందని తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పోరాటాల ద్వారానే ఈ రెండు ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్మికులు, రైతులు సమస్యల పరిష్కారం కొరకు సమక్యంగా కలిసి పోరా డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.మధుసూదన్ రావు, పాశం కోటేశ్వరరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

శ్రీకాంత్ శ్రమకు తగ్గ గుర్తింపు ఎమ్మెల్సీ పదవీ

విశాలాంధ్ర-కందుకూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లను ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో పాల్గొని కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు అభినందించారు, ఈ సందర్భంగా పోతుల రామారావు మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి చేసిన కృషివలనే పార్టీ కార్య కర్తలు, నాయకులు సమిష్టిగా కృషిచేసి శ్రీకాంత్ విజయానికి కారకు లయ్యారన్నారు. ఈ విజయం చంద్రబాబు నాయుడు, లోకేష్ లపై రాష్ట్ర ప్రజల నమ్మకానికి అద్దం పట్టింది అని అన్నారు. ఎల్లప్పుడూ శ్రీకాంత్‌కు తన సహాయ సహకారాలు ఉంటాయని, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని అభినందనలు తెలియ జేశారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీగా గెలుపొందిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అధిక శబ్ద సైలెన్సర్ల వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: అధిక శబ్దం చేసే సైలెన్సర్లు అమర్చి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని యస్.పి. విజయ రావు హెచ్చరించారు. రెండు నెలల్లో 420 సైలెన్సర్ లు పోలీసులు రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. గతం లో 170 సైలెన్సర్ లు ధ్వంసం చేశారు. ప్రజలు నగరంలో, పొల్యూషన్ ఫ్రీ రైడ్ లు పోలీసులు చేస్తామని అంటున్నారు. కొత్తగా బాంబులు పేలితే వచ్చే శబ్దం లాగా సైలెన్సర్ లోపల నుండి 'ధాం ధాం ' అని శబ్దాలు వచ్చేలా కొత్త సైలెన్సర్ లతో పోలీసులకు సవాలుగా మారింది. పోకిరీలకు పోలీసులు దడ పుట్టిస్తున్నారు. విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై నెల్లూరు ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ద్విచక్రవాహనాల సైలెన్సర్ లతో అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని యస్.పి. ఆదేశాల మేరకు అడిషనల్ యస్పి అధ్వర్యంలోట్రాఫిక్ పోలీసుల సమక్షంలో 420 సైలెన్సర్ లను ధ్వంసం. డ్రంక్ అండ్‌డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ ధరించాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ప్రజలకు ఎస్పీ విజయ రావు సూచనలు చేశారు. మాగుంట లేవుట్ లోని అవుట్ పోస్టు సమీపంలో జిల్లా యస్.పి. విజయ రావుఆదేశాల మేరకు అడిషనల్ యస్పిప్రసాద్ అధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో అధిక శబ్దాలు చేసేలా బిగించిన 420 సైలెన్సర్ లును గుర్తించి వాటిని తీసివేసిన సైలెన్సర్ లను రోడ్డు రోలర్ తొక్కించారు. రణగొణ ధ్వనులు చేసే సైలెన్సర్లను ఆయా వాహనదారులచే ఊడ దీయించి తిరిగి బండికి వచ్చిన ఒరిజినల్ సైలెన్సర్లనే బిగించేలా చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్.పి ప్రసాద్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో అధిక శబ్దం చేసే సైలెన్సర్లతో ప్రయాణించే వాహనా లను ఉపేక్షించమన్నారు. వాహనదారులు ఈ విషయంలో ఒరిజినల్ సైలన్సర్లనే ఉపయోగించాలన్నారు. సైలెన్సర్ తీసేసి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు పెడతామని, వాహనాలకు ఇటువంటి సైలెన్సర్లను విక్రయించే షాపుల యజమానులు, వాటిని బిగించే మెకానిక్ లపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై కూడా ఈ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీసులు సూచించారు.

పసుపు రైతుల ఆందోళన

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధి కొత్తపల్లిలో పసుపు రైతులు పసుపుకు మద్దతు ధర ప్రకటించాలని ఏపీ రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో శనివారం రైతులు పొలాల్లో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పసుపు కు కింటాకు పదివేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉదయగిరిలో పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి వెంటనే పసుపు కొనుగోలు చేయాలన్నారు. స్థానిక స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ చక్రధర్ బాబు స్పందించి పసుపు రైతులను కాపాడాలని కోరారు. ఈ కార్య క్రమంలో రైతులు రైతు కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనిల్..మీ బంధువు ఆక్రమించిన మూడు ఎకరాల మాటేమిటి?

- సెక్షన్-7 ప్రకారం కనీసం నోటీసులు ఇవ్వలేదు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు బద్దెపూడి రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు అంబాపురం సర్వేనెంబర్ 1/ 1 లో మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ బంధువు స్థానిక కార్పొరేటర్ కూకటి ప్రసాద్ ఆక్రమించిన మూడు ఎకరాలపై అనిల్ ఏం సమాధానం చెబుతారని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు బద్దెపూడి రవీంద్ర ప్రశ్నించారు. స్థానిక అంబాపురం వివాదాస్పద భూమి వద్ద శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఆర్పిఎస్, వివిధ మాదిగ సంఘాల ఆధ్వర్యంలో పేద దళితులు గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించడం అన్యాయమన్నారు. మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ప్రోత్సాహంతోనే మాదిగల గుడిసెలను తొలగించారని, దీనికి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. మొత్తం 12 ఎకరాల భూమిలో ఇప్పటికే స్థానిక కార్పొరేటర్ మూడు ఎకరాల ఆక్రమించి వివిధ భవనాలు కూడా నిర్మించారని పాపం నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు ఈ ఆక్రమణల్లో కనిపించవా అంటూ ఆయన ధ్వజమెత్తారు. నెల్లూరు కొండయ్య పాలెం గేటు సమీపంలో ఎస్సీ హాస్టల్ స్థలాన్ని గతంలో రిక్రియేషన్ క్లబ్ కూడా రెవెన్యూ యంత్రాంగం కేటాయించిన సంఘటన ఉందని పేద దళితులకు ఎందుకు భూములు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగలపై కక్ష కట్టి అనిల్ కుమార్ యాదవ్ తన బంధువైన కూకట్ ప్రసాద్ కు లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యంతో మాదిగలు వేసుకున్న గుడిసెలను తొలగించేలా కుట్ర చేశారన్నారు. వివిధ రాజకీయ పార్టీలతో పాటు దళిత సంఘాలన్నిటిని కలుపుకొని సోమవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామ న్నారు. ఈ సమావేశంలో మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లావుల శ్రీనివాసులు, శ్రీనివాసులు, కన్యకేశ్వరరావు, గురవయ్య, సునీత, సాల్మాన్ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వశాఖల్లోకెల్లా రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని, జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల పనితీరు ప్రశంసనీయమని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. శనివారం నగరంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలోని పాత జూబ్లీ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తన తండ్రి రెవెన్యూ శాఖలో తహశీల్దారుగా విధులు నిర్వర్తించి రిటైర్ అయ్యారని, చిన్నప్పటి నుంచి రెవెన్యూ శాఖతో తనకు మంచి అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. తాను కూడా రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి కలెక్టరు స్థాయికి ఎదిగానని, రెవెన్యూ ఉద్యోగుల సహకారంతో ఎక్కడా లోటుపాట్లు లేకుండా విధులు నిర్వహించగలుగుతున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు తమ అనుభవాలను ప్రస్తుతం పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులతో పంచుకుని, విధి నిర్వహణలో వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా ప్రజలకు దగ్గరగా ఉండి మెరుగైన సేవలు అందించిన రెవెన్యూ ఉద్యోగులు, పదవీ విరమణ అనంతరం మంచి ఆరోగ్యంతో ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ ఉద్యోగులందరూ కలసి ఈ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఉద్యోగులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని కలెక్టర్ ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ను రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా సత్కరించగా, కలెక్టర్ రెవెన్యూ ఉద్యోగులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంచలరెడ్డి, అధ్యక్షులు ముత్యం నరసింహులు, కార్యదర్శి జి వేణుగోపాల్, కోశాధికారి సుధాకర్, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు పాల్గొ న్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని సెక్షన్స్, డిసిఆర్‌బి, ఐటి కోర్, స్పందన, పిఆర్‌ఓ విభాగాల రికార్డులు, పనితీరు పరిశీలించి ఎస్పి విజయరావు తగు సూచనలు చేశారు. ఆహ్లాదకర వాతా వరణంలో ఒత్తిడికిలోను కాకుండా విధులు నిర్వహించాలని, ఎటువంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పోలీసు శాఖకు మీరే వెన్నెముక అన్నారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా చూడాలని, సమయానికి అన్ని రికార్డులు అప్‌డేట్ చేయాలని,సమయ పాల న పాటించాలని విధులలో అలసత్వం వహి స్తే సహించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది సంక్షేమం, సమస్యలు ఏమైనా తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ.8,78,607



విశాలాంధ్ర- పలేటివారిపాలెం: మండలంలోని మాల కొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు వచ్చిన ఆదాయం రూ.8,78,607 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ .4,700, కుంకుమార్చన ద్వారా రూ.22,560, తలనీలాల ద్వారా రూ .34,525, వాహన పూజల ద్వారా రూ.3,060, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.1,93,300, స్థల పురాణం ద్వారా రూ.1,500, రూము అద్దెలు ద్వారా రూ.28,910, కవర్లు ద్వారా 5,250 రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా 1,66,480 రూపాయలు ,అన్న ప్రసాదాల ద్వారా రూ.3,79,322 ఆదాయం వచ్చింది. ఇతర విరాళము లు రూ.38,000, వివాహముల ద్వారా రూ. 1000, మొత్తం 8,78,607రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

అతివేగం మంచిది కాదు: సిఐ

విశాలాంధ్ర- ఉదయగిరి: ద్విచక్ర వాహనాలను యువకులు అతివేగంతో నడప రాదని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు సూచించారు. శనివారం సిఐ కార్యాలయ ఆవరణలో పట్టణ యువకులకు అవగాహన కలిగించారు. తప్పని సరిగా హెల్మెట్ వాడాలన్నారు . పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్ వాడే వాహనదారులకు ఫైన్ వేయడంతో పాటు వాహనం నుంచి సైలెన్సర్ తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎన్ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారానికి పర్చూరు ఎస్ఐ చేయూత

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో ఆకలి బాధ లేకుండా చదువుకోవడం కోసం గ్రామానికి చెందిన నాగరాజుపల్లి వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రాజా, పర్చూరు సబ్ ఇన్స్పెక్టర్ పనిచేస్తున్న ఎన్.సీ ప్రసాద్ లు గత నెల రోజులుగా అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. ఈ రోజు వారి తల్లి పద్మావతమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు, ఉపాధ్యాయుడు, విద్యార్థులు పద్మావతమ్మను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రత్యేక తరగతుల సమయం లో తను చదివిన పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం పర్చూరు ఎస్సై ఎన్ సీ ప్రసాద్, వారి కుటుంబ సభ్యులు సాయంత్రం అల్పా హారం ఏర్పాటు చేస్తున్నారని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్రకుమార్, కలిశెట్టి వంశీ,విశ్రాంత ఉపాధ్యాయురాలు కంచి అరుణ,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ విష్ణు కుమార్ రెడ్డి, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే వినూత్న కార్యక్రమమే గడప గడప కు మన ప్రభుత్వమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం టిపి గూడూరు మండలం కొత్త కోడూరు పంచాయతీ పరిధిలో నాల్గవ రోజు గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటించిన మంత్రి కాకాణికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్న వైనం తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ గ్రామా ల ప్రాధాన్యతల మేరకు కనీస అవసరాలతో పాటు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. నాలుగేళ్ల పరిపాలన పూర్తయిన తర్వాత ప్రజా ప్రతినిధు లందరూ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? ధైర్యంగా తెలుసుకునేందుకు వేదిక ముఖ్యమంత్రి కల్పించా రన్నారు. గ్రామాల్లో గతంలో అనేక సమస్యలు కనిపించే వని, ప్రస్తుతం గ్రామాలకు కావాల్సి న మౌలిక వసతులు కల్పించామనే ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. మత్స్య కార గ్రామాల్లో వేటకు వెళ్లే రోడ్లు, రైతులు పొలాలకు వెళ్లే రోడ్లు కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ హేమలత, వివిధ శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

విశాలాంధ్ర -ఉదయగిరి: పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి జరుగుతాయని మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి తెలిపారు. శనివారం సెంటి మెరిస్ ప్రైవేట్ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మౌలిక చదువు సదుపాయాలపై ఆరా తీశారు. మండలంలో నాలుగు కేంద్రాలలో 656 మంది రెగ్యులర్ ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులు రాయబోతున్నారని తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 8.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు.

పది పరీక్షలకు 280 మంది విద్యార్థులు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలో రెండు పరీక్షా కేంద్రాలలో 280 మంది విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని ఎంఈఓ జ్యోతి తెలిపారు. ఏ ఎస్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 130 మంది, ఏపీ మోడల్ పాఠశాలలో 150 మంది పరీక్షలు రాస్తారని తెలిపారు. మండలంలోని దుబ గుంట చిరమన, శ్రీ కొలను, కావలి ఎడవల్లి, గుంపర్లపాడు, గుడిపాడు, ఏఎస్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, ఏపీ మోడల్ పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. దుబగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు వింజమూరులో, కావలి ఎడవల్లి గుంపర్లపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు కలిగిరి కేంద్రాలలో పరీక్షలు రాస్తారని తెలిపారు. మిగిలిన ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఏఎస్ పేట రెండు కేంద్రాలలో రాస్తారని తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ తరలింపు ట్రాక్టర్ స్వాధీనం -ఒకరు అరెస్టు

విశాలాంధ్ర -లింగ సముద్రం: మండల పరిధిలోని పెద ప మని గ్రామ సమీపంలో నుండి ఎలాంటి అనుమతు లు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసు క ట్రాక్టరును ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కథనం మేరకు .. కొండాపురం మండలం భీమవరం పాడు గ్రామానికి చెందిన గోపాల సుధాకర్ ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. అందుకున్న ఎస్సై ఇసుక ట్రాక్టర్లు స్వాధీన పరుచు కున్న ట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టరును స్టేషనుకు తరలిం చినట్లు ఎస్సై తెలిపారు.

టిడిపి బలోపేతానికి కలసికట్టుగా కృషి చేద్దాం

టీడీపీ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నావూరు శైలేంద్ర బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజన్లో టీడీపీ రాష్ట్ర ఎస్సిసెల్ ఉపాధ్యక్షులు నావూరు శైలేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టిడిపి నగర అధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితాటి వెంకటేశ్వర రావు, నెల్లూరు రూరల్లో టిడిపిని బలోపేతం చేయడానికి అందరం కలసికట్టుగా పనిచేసి, నారా చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయా లని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మెట్టు క్రాంతి కుమార్, 32వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు తోట సునీల్, 35వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు చంద్ర, 36వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు శశిధర్, టీడీపీ నాయకులు చిన్న మస్తాన్, హజరత్ నాయుడు, బత్తల కృష్ణ, బండి రమేష్, వెంకటరమణయ్య (చిట్టి), మామిడి శివ, అక్బర్, అరుణమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్యాద పూర్వకంగా ఎస్పిని కలిసిన మహిళా పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మర్యాద పూర్వకంగా జిల్లా యస్పి విజయరావు, అడిషనల్ యస్పి (అడ్మిన్) హిమవతిని మహిళా పోలీ సులు కలిశారు. మహిళా పోలీసుల విధులు, సంక్షేమంపై యస్.పి ఆరా తీశారు. సత్వరమే పరిష్కరించేలా ఆదే శాలి చ్చారు. ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, దిశయాప్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశాలిచ్చారు. తప్పిపోయిన వారి ఆచూకీ కనుగొనుటలో విధులు బాగా నిర్వహిస్తున్నారని అభినందించి, మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించిన యస్పి విధులలో సమయ పాలన పాటించాలన్నారు. మహిళా పోలీసులు సంతోషం వ్యక్తం చేశారు.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి: జడ్‌పిటిసి

విశాలాంధ్ర- పలేటివా రిపాలెం: రానున్న వేస విని దృష్టిలో పెట్టుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్త కుండా అధికారులు, ప్రజాప్రతి నిధులు కృషి చే యా లని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు. శనివారం మండ లంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ ఇంటూరి భారతి హాజరై మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ నెలలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ముందుగానే అధికా రులు, ప్రజాప్రతినిధులు ప్రణాళిక బద్ధంగా పని చేయా లన్నారు. ఈ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు చెప్పిన సమస్యలను సకాలంలో అధి కారులు స్పందించి చర్యలు చేపట్టా లన్నారు. సచివాలయాల పరిధిలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అనంతరం తహశీల్దార్ సుందరమ్మ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న రీసర్వేకి ప్రజలు సహకరించాలని కోరారు. అంతేకాకుండా నేషనల్ ఖాతాలో ఉండే సర్వే నెంబర్లను ఆన్ లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో గాలికుంటు వ్యాధికి టీకాలు వేస్తామని తెలిపారు. ఏప్రిల్ 15 తేదీ నుండి నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమంలో జరుగుతుందన్నారు. మొబైల్ వెటర్నరీ టీం మండలంలో అందు బాటులో ఉన్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు గ్రామాల్లోని ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించడం లేదన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆయన కోరారు. పొదుపు సంఘాల్లోని మహిళలకు వెలుగు అధికారులు గ్రామస్థాయిలో గ్రామసభలు ఏర్పాటు చేసి వారికి ఇచ్చే రుణాలు పై అవగాహన కల్పిస్తూ ఉపాధి కల్పించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, పంచాయతీ రాజ్ ఏఈ గోపిచంద్, ఏపీఓ సమీర్ బాషా, వెలుగు సిసి అల్లం కుమారి, హౌసింగ్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ స్వర్ణ నరసింహ, ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది, యనమల వరమ్మ, వడ్లమూడి జయమ్మ, సర్పంచ్ లు ఇరపని సతీష్, దేగా వెంకటేశ్వర్లు , వింజం వెంకటేశ్వర్లు, అనుమోలు అమరేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు పా ల్గొన్నారు.

మహిళాభివృద్ధే వైఎస్ జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళలను ఆర్థికంగా బలవంతులుగా మార్చే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారి కోసం అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఈ పథకాలతో మహిళలు వారి కుటుంబాలను మరింత వృద్ధిలోకి తెచ్చుకోవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా 3వ విడత నగదు చెక్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పొదుపు మహిళలు పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకు అపూర్వ ఆహ్వానం పలికారు.జ్యోతిప్రజల్వన అనంతరం వైఎస్సార్ ఆసరా కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆవిష్కరించి అందరికి అందచేశారుఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని అధికారులు,ప్రజాప్రతినిధులను మెప్మా సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాను ఇచ్చిన మాట ప్రకారం 3వ విడత వైఎస్సార్ ఆసరా నగదు మహిళల ఖాతాల్లో జమ చేశారని, ఎన్ని కష్టాలు ఎదురైన ఇచ్చిన మాట ప్రకారం జగనన్న అందరికి సంక్షేమ పథకాలను వర్తింపచేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలవంతులుగా మారి తమ కుటుంబాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వారికి ఇచ్చే నిజమైన ఆస్తి విద్యే అని ఆయన చెప్పిన మాటలు అందరూ గుర్తుంచుకోవాలన్నారు.తమ కుటుంబంలో తాత మునిసిఫ్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఐదు మంది సంతానంలో ఒక్కరినే చదివించే స్తోమత ఉండేదని, తమ తండ్రి రాజమోహన్ రెడ్డిని ఉన్నత చదువులు చదివించారని పేర్కొన్నారు. కాని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారంతో మీరంతా మీ పిల్లలందరిని వృద్ధిలోకి తీసుకురావాలని కోరారుఇలా అందరికి సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో సైతం ప్రజలు ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతన్నల నిరసన
- సచివాలయం, ఆర్బికేలను మూసివేసిన రైతన్నలు

విశాలాంధ్ర- జలదంకి: 'అధికారులు వచ్చారు.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొంటామంటూ చెప్పారు.. బస్తాలు ఇచ్చారు.. ఇప్పటికీ ఒక్క గింజ కూడా తమ వద్ద నుంచి ప్రభుత్వం సేకరించలేదు..' అంటూ కమ్మవారిపాలెం గ్రామ రైతులు జలదంకిలో శనివారం నిరసనకు దిగారు. రైతు భరోసా కేంద్రం తో పాటు సచివాలయాన్ని రైతన్నలు మూసివేశారు. తమ ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించకపోతే తమకు ఆత్మహత్య శరణ్యం అంటూ పురుగుమందుల డబ్బాలతో నిరసనకు దిగారు. ఫిబ్రవరి నెలలో కమ్మవారిపాలెం గ్రామంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు ఆ గ్రామ సచివాలయాన్ని సందర్శించి రైతన్నలతో మాట్లాడారు. రైతన్నలు ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న వైనం చూసి ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అంటూ రైతన్నలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా అధికారులు పదివేల బస్తాలు రైతన్నలకు అందజేశారు. మరో 6000 బస్తాలు రైతన్నలు తమ పలుకుబడితో మిల్లు నుంచి తీసుకొచ్చుకుని ధాన్యం నింపి బస్తాలను నట్లుగా వేసుకొన్నారు. నెల్లూరులోని పౌరసరఫరాల శాఖ అధికారుల వద్దకు పలు దఫాలుగా వెళ్ళామని, త్వరలోనే దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తామని తమకు చెప్పారని రైతన్నలు పేర్కొంటున్నారు. అధికారుల మాటలు నీటి మూటలే అయ్యాయని ఇటీవల కురుస్తున్న వర్షాలకు ధాన్యాన్ని కాపాడలేకపోతున్నామంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక చేసేదేమీ లేకనే నిరసనకు దిగాల్సి వచ్చింది అంటూ రైతన్నలు పేర్కొన్నారు. ఉదయం మొదలైన నిరసన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు వచ్చి రైతన్నలకు హామీ ఇచ్చేవరకు కొనసాగింది. సివిల్ సప్లయర్స్ డిటి సురేష్ బాబు రైతన్నలకు ఎంత నచ్చ చెబుతున్న జాయింట్ కలెక్టర్ ఇచ్చిన హామీనే నెరవేర్చలేకపోయారంటూ నష్టపోయేది మేమేనంటూ రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని అంతా వాగు ఒడ్డున ఉన్న ఇసుక తిన్నెల మీద నట్లుగా పేర్చుకున్నామని, గత సంవత్సరం మే నెలలో కురిసిన వర్షానికి ధాన్యం రాసినీళ్ళపాలు అయిందని రైతన్నలు పేర్కొన్నారు. తమ ధాన్యాన్ని ముందు ఏవో ఒక మిల్లులకు పంపించాలని తరువాత అయినా ట్రక్ సీట్లు కొట్టాలని తాము పండించిన పంటను కాపాడాలని జిల్లా సివిల్ సప్లై అధికారిని రైతన్నలు వేడుకున్నారు. స్పందించిన ఆయన నిబంధనల మేరకే తాము ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని, ఆదివారం శాంపిల్లు తీస్తామని, మరో రెండు రోజుల్లో మిల్లులకు తామే లారీల ద్వారా పంపిస్తామని రైతన్నలకు హామీ ఇచ్చారు. రైతన్నల పరిస్థితి తనకు అర్థమవుతుందని అయితే జీవోని మార్చలేనంటూ చెప్పుకొచ్చారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులు మాత్రం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ముందు తమ ధాన్యాన్ని మిల్లులకు పంపించండి ఆ తరువాత అయినా ట్రక్ షీట్లు ఇవ్వాలంటూ, మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని సెల్ఫోన్లో చూపిస్తున్నాయంటూ జిల్లా పౌరస రఫరాల అధికారి ముం దు తమ బాధను రైతన్నలు వెళ్లగక్కారు. అధికారి అక్కడ ఉండగానే గాలి వాన ఒక్కసారిగా రావడంతో దాన్యం బస్తాల పై ఉన్న పట్టాలని ఒక్కసారిగా లేస్తున్న వైనాన్ని చూసి ఆ అధికారి కూడా చలి%శీ% చి పోయారు. వర్షం ప్రారంభమైన సమయంలో అధికారి వద్ద ఉన్న రైతన్నలంతా ఒక్కసారిగా ధాన్యం బస్తాలు వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు ధాన్యం బస్తాల వద్దకు పరుగులు తీశారు. ఆదివారమైనా రైతన్నల కోసం అధికారులంతా సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలుకు మార్గం సుగమం చేయాలంటూ సొసైటీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. జలదంకి మండల కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ భరత్, మండల వ్యవసాయ శాఖ అధికారి శైలజ, సర్పంచ్ తమ్మినేని సతీష్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల పిల్లలకు సువర్ణావకాశం..

ఏప్రిల్ 2న మన నెల్లూరులో జీ తెలుగు డ్రామా జూనియర్స్ ఆడిషన్స్ !

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు ఇప్పుడు డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్లో మీ ముందుకు వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 6 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయ వంతంగా 5 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు ప్రతిభగల గాయనీ గాయకు లనూ ఆడిషన్స్‌కి ఆహ్వానిస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 6 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులతో పాటు సంగీతంపై మక్కువ

గల వారికీ ఇదే చక్కని అవకాశం3 నుంచి13 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీపిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్‌తో పాటు సింగింగ్ షో కోసం ఆన్గ్రౌ గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించ నుంది. గాయకులుగా మారాలని కలలు కనే అన్నివయస్సుల వారికీఅద్భుత అవకాశం అందిస్తోంది మీజీ తెలుగు.ఏప్రిల్ 02న సీజన్స్ ఇన్, పోలీస్ ఆఫీస్ రోడ్, దర్గామిట్ట,నెల్లూరు నందు ఉదయం9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9154984009 నెంబరుకి కాల్ చేయవచ్చు. మట్టిలోని మాణిక్యా లను గుర్తించేందుకు ఏప్రిల్ 02న నెల్లూరు వచ్చేస్తోంది మీ జీ తెలుగు!..

మెగా డీఎస్సీ తక్షణమే విడుదల చేయాలని 3న చలో కలెక్టరేట్: డివైఎఫ్ఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అధికారంలోకి వస్తే ప్రతి యేటా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పినా జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్స రాలు నుంచి డిఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. వి రమణ విమర్శించారు. నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బాలాజీ నగర్ సిపిఎం ఆఫీస్ డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో టిటిసి, బీఈడీ చేసిన అభ్యర్థులు దాదాపు 10 లక్షల మంది డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని యువతకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మరిచి నిరుద్యోగులను నట్టేట్లో ముంచి వారి ఆత్మహత్యలకు కారణం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచి ఇప్పటిదాకా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో టీచర్ల భర్తీకై డీఎస్సీ ప్రకటన రాకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో దాదాపు 25 వేల పోస్టులకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉంటే విద్యాశాఖ మంత్రి మా త్రం నోటికి వచ్చిన లెక్క లు చెబు తున్నారని కనీస అవగాహనా లేకుం డా మాట్లాడుతు న్నారని విమ ర్శించారు. రాష్ట్ర ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉం టే తక్షణమే డీఎస్సీ నోటిఫి కేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బిపి నరసింహ కంటే కోటేశ్వర రావు జగదీష్ పాల్గొన్నారు.